నమస్తే తెలంగాణ

హైదరాబాద్, ఆదివారం 16 మార్చి 2025 | 9

## లక్ష దాటిన ఎప్‌సెట్ దరఖాస్తులు

హైదరాబాద్, మార్చి 15 (నమస్తే తెలంగాణ) : ఇంజినీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీజీ ఎప్‌సెట్ దరఖాస్తులు లక్షదాటాయి. శనివారం వరకు మొత్తం 1,20,333 దరఖాస్తులు వచ్చాయి. ఇంజినీరింగ్‌కు 85,702, అగ్రికల్చర్-ఫార్మసీ విభాగానికి 34,541, రెండు పేపర్లు రాసేందుకు 90 మంది చొప్పున మొత్తం 1,20,333 దరఖాస్తులు వచ్చినట్టు కన్వీనర్ ప్రొఫెసర్ డీన్‌కుమార్, కో-కన్వీనర్ ప్రొఫెసర్ విజయ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఏప్రిల్ 4 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశమున్నది.